# ఇంకా ఆరు రోజులే..

## ఓటరు దరఖాస్తుకు ఈ నెలాఖరు వరకు గడువు

- ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుకు అవకాశం
- ఇప్పటికే తుది జాబితా విడుదల
- అయినా కొత్త ఓటరు నమోదుకు 31 వరకు చాన్స్
- ములుగు నియోజకవర్గంలో 220,886 మంది ఓటర్లు

ములుగు టౌన్, అక్టోబర్ 25: ఓటరు దరఖాస్తుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. అర్హులైన వారు ఓటు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకు గడువు ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఓటరు జాబితా ఈనెల 4వ తేదీన ప్రకటించగా, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ 9న విడుదలైంది. అయినప్పటికీ ఎన్నికల సంఘం నూతన ఓటరు నమోదుకు ఈనెల 31వ తేదీ వరకు చివరి అవకాశాన్ని ఇచ్చింది. ఫారం-6 ద్వారా ఆన్‌లైన్‌లో కొత్త ఓటర్లు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. వచ్చే నెల 30న తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని యంత్రాంగం సెప్టెంబర్ 19 వరకు ఫారం-7, 8 ద్వారా మార్పులు, చేర్పులకు చాన్స్ ఇచ్చింది. ఫారం-6తో ఆన్‌లైన్‌లో గానీ, నేరుగా బూత్ లెవల్ అధికారుల ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపింది. ఈనెల 4న విడుదలైన ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాల వారీగా ఉండగా ఇప్పుడు కొత్తగా నమోదు చేసుకున్న వారి జాబితాను సప్లిమెంట్‌గా ప్రచురిస్తామని అధికారులు తెలిపారు. 2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఈనెల 31వ తేదీ వరకు ఆధార్ కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రం అందజేస్తే, వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కోవచ్చు.

### ఆన్‌లైన్‌లో మాత్రమే..

జిల్లాలో ఓటరు నమోదుకు 6రోజులే గడువు మిగిలి ఉంది. ఎన్నికల కమిషన్ నూతన ఓటు నమోదుకు చివరిగా ఈనెల 31 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే అవకాశం కల్పించింది. ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, ఇతర వివరాల మార్పునకు అవకాశం కల్పించలేదు. మరోవైపు ఓటు హక్కు వినియోగం, ఓటరు నమోదు గురించి ప్రత్యేక వాహనం ద్వారా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

**ములుగు నియోజకవర్గంలో మండలాల వారీగా ఓటర్ల వివరాలు**

| మండలం | పురుషులు | స్త్రీలు | ట్రాన్స్ జెండర్స్ | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|---|
| ములుగు | 23,867 | 25,233 | 08 | 49,108 |
| వెంకటాపూర్ | 15,405 | 15, 892 | 01 | 31,298 |
| గోవిందరావుపేట | 11,505 | 12,159 | 02 | 23,666 |
| తాడ్వాయి | 8,516 | 8,782 | 0 | 17,298 |
| ఏటూరునాగారం | 10,901 | 11,468 | 05 | 22,374 |
| కన్నాయిగూడెం | 4,421 | 4,493 | 0 | 8,914 |
| మంగపేట | 18,501 | 18,530 | 03 | 37,034 |
| కొత్తగూడ | 11,130 | 11,436 | 01 | 22, 567 |
| గంగారం | 4,342 | 4,284 | 01 | 8,627 |
| మొత్తం | 108,588 | 112,277 | 21 | 220,886 |

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఎస్పీ కిరణ్ ఖరే



పట్టుబడిన వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

కృష్ణకాలనీ, అక్టోబర్ 25: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్నికల కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని సీఆర్ నగర్, బాంబుల గడ్డలో ఎస్పీ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. భూపాలపల్లి పోలీసులు సీఆర్ నగర్‌లో ఇండ్లలో తనిఖీలు నిర్వహించి, జాతీయ ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలు తనిఖీలు చేశారు. అనంతరం అనుమానం ఉన్న, అనుమతి పత్రాలు లేని వాహనాలను పట్టుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్‌ను ఎవరూ ఉల్లంఘించొద్దని సూచించారు. ఎవరైనా గుడుంబా విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, బెల్ట్‌షాపులు నడుపుతున్నట్లు తమ దృష్టికి తెస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహరెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కాళేశ్వరం చెక్ పోస్ట్ తనిఖీ

కాళేశ్వరం: కాళేశ్వరం వద్ద ఉన్న అంతరాష్ట్ర వంతెన వద్ద ఉన్న పోలీస్ చెక్ పోస్ట్‌ను బుధవారం ఎస్పీ కిరణ్ ఖరే తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణాలోకి, తెలంగాణ నుంచి మహారాష్ట్రలోకి వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేశారు. అన్ని వాహనాలను తనిఖీలు చేయాలన్నారు.

# లక్నవరంలో పర్యాటకుల సందడి

గోవిందరావుపేట, అక్టోబర్ 25 : పర్యాటక ప్రాంతమైన లక్నవరం సరస్సు వద్ద బుధవారం పర్యాటకుల సందడి నెలకొంది. దసరా సెలవుల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. వేలాడే వంతెనలపై నడుస్తూ బోటింగ్ పాయింట్‌కు చేరుకున్నారు. సరస్సులో బోటు షికారు చేస్తూ లక్నవరం అందాలకు ఫిదా అయ్యారు.



పెద్ద బోటులో షికారు




ములుగులో ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది

# ములుగులో పోలీస్ బలగాల ఫ్లాగ్ మార్చ్

ములుగు రూరల్/ఏటూరునాగారం, అక్టోబర్ 25: ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో విశ్వాసం నింపి వారిని చైతన్యం చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ చేపట్టినట్లు ఎస్పీ గౌష్‌ఆలం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ మీదుగా ప్రభుత్వ దవాఖాన నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. మావోయిస్టులతోపాటు అసాంఘిక శక్తులకు భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలకు పోలీస్‌శాఖ అండగా ఉంటుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదనపు ఎస్పీ సదానందం, సీఆర్పీఎఫ్ కమాండెంట్ రూడివారిఘీసే, డీఎస్పీ రవీందర్, సీఐలు రంజిత్‌కుమార్, దయాకర్, శంకర్, ఎస్సైలు సతీశ్, రాజు, మస్తాన్, తాజొద్దీన్ ఉన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోలీసుల మార్చ్ ఫ్లాగ్ నిర్వహించారు. మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు నుంచి బొడ్రాయి మీదుగా సీఆర్పీఎఫ్ బలగాలు, సివిల్ పోలీసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్పీ గౌస్ ఆలం, ఏఎస్పీ సంకీర్త్, సీఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌పై అవగాహన ఉండాలి

### కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 25: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు నిర్వహించవలసిన విధులపై సెక్టోరియల్ ఆఫీసర్స్, మాస్టర్ ట్రైనర్స్, నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ఎలాంటి అవాంతరాలు, పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, నోడల్ ఆఫీసర్స్, తహసీల్దార్లు, సెక్టోరియల్ అధికారులు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**




★Receptionist & Pre primary teachers in School, Requirements: Female, Fluent English, Any Degree/ B.Tech, Salary: 5000/- to 8000/-, # Opp. Rio Water Plant, Gopalpur, HNK. 8309245271.
NTW-321569

★Urgent Requirement Female Tele-callers in Corporate Banking, Finance Sector, Salary+Incentives. Job Location Hanamkonda. Cell: 8886188690
NTW-5680

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**SHOP FOR RENT**

★Shop for Rent at R.N.T. Road, Chowrastha, Warangal, Telangana. Shop at Gold Merchant Area. Cell: 8247484904.
NT-320420

**CHANGE OF NAME**

★I, the undersigned SHAZIA AFREEN, W/o. MOHAMMAD JAVEED of my minor son name as MOHD GULAM YAZDANI have changed my son name to MOHAMMAD ZUIIAIB, S/o. MOHAMMAD JAVEED, R/o. H.No. 3-1-259, Kakatiya Colony. Hanamkonda, Hanumakonda District - 506001, Telangana State, India, and solemnly declare:-
NTW-000

★I, the undersigned MOHAMMED ISMAYIL S/o. MOHAMMAD IBRAHIM (Old Name) R/o. H.No. 5-3-37/1, Idga, Lashkar Bazar, Hanamkonda, Hanumakonda District - 506001, Telangana State, India, I have change my Name to MOHAMMED ISMAIL, S/o MOHAMMED IBRAHIM (New Name) and solemnly declare.
NTW-000

★I, the undersigned NIKHAT, W/o MOHAMMED AZEEMUDDIN KHAN R/o. H.No. 7-7-177, Ujili Base, Hanamkonda, Hanumakonda District - 506001, Telangana State, India, I have change my Name to SAFIYASULTANA to NIKHAR, W/o MOHAMMED AZEEMUDDIN KHAN and solemnly declare.
NTW-000

★I, the undersigned MOHAMMED AZEEMUDDIN S/o MOHAMMED ZIAUDDIN R/o. H.No. 7-7-177, Ujili Base, Hanamkonda, Hanumakonda District - 506001, Telangana State, India, I have change my Name to MOHAMMED AZEEMUDDIN KHAN S/o MOHAMMED ZIAUDDIN and solemnly declare.
NTW-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565